

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 11, ఏప్రిల్ 2025

4 పేజీలు








# వైభవంగా శ్రీవారి వసంతోత్సవాలు ప్రారంభం

తిరుమల,ఏప్రిల్10,మనం న్యూస్:తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు గురువారం శోభాయమానంగా ప్రారంభమయ్యాయి.వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఎండ వేడి నుండి స్వామివారు ఉపశమనం పొందేందుకు జరిపే ఉత్సవం కావడంతో దీన్ని ఉపశమనోత్సవం అని కూడా అంటారు. ఈ ఉత్సవంలో సుగంధాన్ని వెదజల్లే పుష్పాలతోపాటు పలురకాల మధురఫలాలను స్వామివారికి నివేదిస్తారు. ఈ వేడుకల కోసం ఆకర్షణీయంగా మండపాన్ని రూపొందించారు.ఇందులో భాగంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామి వారు నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. ఉదయం ఆస్థానం చేపట్టారు. వైభవంగా స్నపనతిరుమ ంజనంవసంతోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు శ్రీ భూ సమేత మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం శోభాయవ ానంగా జరిగింది. ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా క్షీర(పాలు), దధి(పెరుగు), మది(తేనె), నారికేళం(కొబ్బరినీళ్లు), హరిద్రోదకం(పసుపు), గంధోదకం(గంధం)తో స్నపనం నిర్వహించారు. వీటితో శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖనసాగమోక్తంగా చేపట్టారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు.

**ఏప్రిల్ 11న స్వర్ణరథోత్సవం**

వసంతోత్సవాల్లో రెండవ రోజైన ఏప్రిల్ 11న ఉదయం 8 నుండి 10 గంటల వరకు శ్రీభూ సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**రాజంపేట మున్సిపాలిటీకి సిఎస్ఆర్ నిధులతో 6,చెత్త సేకరణ ఆటోలు**


**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**




రాయచోటి, ఏప్రిల్ 10,మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం కలెక్టరేట్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజంపేట మున్సిపాలిటీకి సిఎస్ఆర్ నిధులు 21 లక్షలతో కొనుగోలు చేసిన 6 చెత్త సేకరణ ఆటోలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ సమక్షంలో రాజంపేట మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారుచెత్త సేకరణకు సంబంధించి గతంలో ప్రతి ఇంటి నుంచి డబ్బులు వసూలు చేసే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరి దగ్గర ఒక పైసా కూడా డబ్బులు తీసుకోకుండా ఉచితంగా చెత్త సేకరించడం జరుగుతుందన్నారురాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజులలో మున్సిపాలిటీల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారుఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకేపాటి విక్రమ్ రెడ్డి జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లు కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు

# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణ వేదిక సిద్ధం





**టీటీడీ, జిల్లా అధికారుల సమన్వయంతో విస్తృతమైన ఏర్పాట్లు**

**భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ**

**భక్తులకు తలంబ్రాల ప్యాకెట్లు సిద్ధం: టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు**

ఒంటిమిట్ట/తిరుపతి,ఏప్రిల్10,మనం న్యూస్: ఒంటిమిట్టలో శుక్రవారం సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 గంటల మధ్య శ్రీ సీతారామ కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. ఒంటిమిట్ట ఆలయ ప్రాంగణంలోని పరిపాన భవనం మీటింగ్ హాల్లో ఛైర్మన్, ఈవో జె.శ్యామలరావు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జేఈవో వీరబ్రహ్మం, జెసి అదితి సింగ్, ఎస్పీ ఈజీ. అశోక్ కుమార్, సివిఎస్వో హర్షవర్ధన్ రాజుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ..ఏకశిలానగరంలో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణాన్ని టిటిడి, జిల్లా యంత్రాంగం సమన్వయంతో వైభవంగా నిర్వహిస్తాం. ముఖ్యమంత్రివర్యులు పట్టువస్త్రాలు సమర్పణ శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

**రానున్న సంవత్సరంలోని**

# పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని**




తిరుపతి, ఏప్రిల్ 10: రానున్న సంవత్సరంలో పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాల్సిన ఆవశ్యకత ఉందని, అందు కొరకు ప్రణాళికా బద్ధంగా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, మానవ వనరులు, పోలీస్ బలగాలు, ఎలక్టోరల్ రోల్ తదితర అంశాలపై దృష్టి సారించి, ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణ జరిగేలా ఉండాలని ఆం.ప్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పేర్కొన్నారు.

గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రానున్న సంవత్సరం మునిసిపల్ ఎన్నికలు, పంచాయితీ రాజ్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై అధికారులకు సూచనలు చేస్తూ, అలాగే అధికారుల సలహాలు సూచనలను కోరుతూ ఆం.ప్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఐఏఎస్ (రిటైర్డ్) గారు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఐఏఎస్ (రిటైర్డ్) తో కలిసి మేథో మథన కార్యక్రమంలో పాల్గొనగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జెసి శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డి ఆర్ ఓ నరసింహులు, పంచాయితీ రాజ్ శాఖ, మునిసిపల్ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ తదితర సంబంధిత అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆం.ప్ర సిఈసి కమిషనర్ నీలం సాహ్ని మాట్లాడుతూ రానున్న పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఈవిఎం ల వినియోగంపై పరిశీలిస్తున్నామని, వాటి సాధ్యా సాధ్యలపై అధికారుల సూచనలు సలహాలను ఆహ్వానిస్తూ చర్చించారు. అంతే కాకుండా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, భద్రత బలగాలు, మానవ వనరులు, బడ్జెట్ తదితర అంశాలపై ముందస్తు అంచనాలతో ప్రణాళికలు సిద్ధం కావలసి ఉంటుందని ఆం.ప్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఐఏఎస్ (రిటైర్డ్) తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఐఏఎస్ (రిటైర్డ్) మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పంచాయితీ, మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత పై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వారి సూచనలు ఎంతో విలువైనవి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవి మనోహరాచారి, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, డిప్యూటీ కమిషనర్ తిరుపతి మున్సిపాలిటీ అమరయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ కోదండరాముని తెప్పోత్సవాలు ప్రారంభం



తిరుపతి(టీటీడి) ,ఏప్రిల్10, మనం న్యూస్: తిరుపతి శ్రీకోదండరామస్వామి తెప్పోత్సవాలు గురువారం శ్రీరామచంద్ర పుష్కరిణిలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. శ్రీ సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తులను రామచంద్ర పుష్కరిణికి వేంచేపు చేశారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు తెప్పోత్సవం నిర్వహించారు. విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీ సీతారామలక్ష్మణులు ఆశీనులై ఐదుచుట్లు తిరిగి భక్తులను అనుగ్రహించారు. ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ ముని శంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై పట్టాభిరాముడు విహరింపు...



చంద్రగిరి, ఏప్రిల్ 10 మనం న్యూస్ : చంద్రగిరిలోని శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం 6 గంటలకు హనుమంతు వాహనంపై పట్టాభిరాముడు విహరించారు. చంద్రగిరి పట్టణ పురవీధుల్లో శ్రీ కోదండ రామస్వామి దేవరలు అంగరంగ వైభవంగా ఊరేగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎడ్యుక్యూటివ్ ఆఫీసర్ జి. దేవేంద్రబాబు, ఆలయ అధికారి ముని హరిబాబు, అర్చకులు శ్రీనివాస బట్టర్ మరియు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిన తిరుపతి

**కమిషనర్ ఎన్.మౌర్య కు అభినందనలు**

రాష్ట్రంలో పన్నుల వసూళ్లలో తిరుపతి నగరపాలక సంస్థ మూడవ స్థానంలో నిలవడంతో రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ అధికారులు కమిషనర్ ఎన్.మౌర్యను అభినందించి జ్ఞాపికను అందించారు. గురువారం పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కమిషనర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొన్నారు. రాష్ట్రంలో పన్నుల వసూళ్లలో తిరుపతి మూడవ స్థానంలో నిలవడంతో ప్రత్యేక కార్యదర్శి సురేష్, సి.డి.ఎం.ఏ. సంపత్ కుమార్ లు కమిషనర్ ఎన్.మౌర్యను అభినందించి సన్మానించారు.




## విద్య తో తమ కలలను సాకారం చేసుకోండి..!

**విద్యార్థులను విద్యావేత్తలుగా సమాజ సేవకు పునరకితం చేయాలన్నదే తన లక్ష్యం: కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి**

సాంస్కృతిక కళలతో కెవ్వు కేకమనేలా అలరించిన శ్రీ సాయిరాం పాఠశాల విద్యార్థులు

చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 10మనం న్యూస్: విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని వెంకటరామిరెడ్డి అన్నారు . గురువారం కరెస్పాండెంట్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో భాకరాపేట శ్రీ సాయిరాం హై స్కూల్ 24వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి టి డి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణా విలువలతో కూడిన విద్యను అభ్యసించి, తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవడం కోసం అహోరాత్రులు శ్రమించాలని విద్యార్థులను కోరారు. సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యను సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వామ్యులవుతారని అన్నారు. తల్లిదండ్రులే తమ పిల్లల భవిష్యత్తుకు పునాది అన్నారు. పిల్లల ప్రవర్తనను గమనించి వారిని సన్మార్గంలోకి నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే వారి భవిష్యత్తు బంగారమయమవుతుందన్నారు. కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తాము కనిన కలలను, సాకారం చేసుకోవడానికి అహోరాత్రులు నిద్రాగారాలు

5లో

# గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ యువతకు అండగా ఉంటా..

**ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడుడాక్టర్ రాహుల్ ..**



ఎస్ఆర్ పురం ఏప్రిల్ 10 మనం న్యూస్... గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో యువతకు అందగా ఉంటా గ్రామీణ క్రీడలు ప్రోత్సహిస్తా...యువత అందరికీ తోడుంటానని ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్.. అన్నారు గురువారం ఎస్ఆర్ పురం మండలం పెద్ద తయ్యూరు క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ రాహుల్ పాల్గొన్నారు.. క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో విజయం సాధించిన పుత్తూరు ఉత్తరపు కండిగా టీంకు బహుమతి ప్రధానం చేశారు అనంతరం క్రీడాకారులకు అభినందించారు అనంతరం ఎల్ క్రికెట్ ఆటల్లో గెలుపు ఓటమి సహజం అందరూ కలిసి కలిసి ఉత్సాహంగా ఆట పోటీల్లో పాల్గొనాలని తెలియజేశారు అలాగే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఆరు మండలాల్లో క్రికెట్ వాలీబాల్ టెన్నిస్ కబడ్డీ వంటి ఆట పోటీలు నిర్వహించడానికి కృషి చేస్తా అలాగే మన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వెదురుకుప్పం మండలంలో మినీ స్టేడియం త్వరలో ఏర్పాటు చేస్తాం.. యువతకు అండగా ఉంటాం అని డాక్టర్ రాహుల్ తెలిపారు అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు మొదటి ప్రైజ్ 50 వేల రూపాయలు స్పాన్సర్ చేసిన టిడిపి యువ నాయకుడు సాఫ్ట్వేర్ బాలు ను డాక్టర్ రాహుల్ అభినందించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ బాబు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వ్యక్తిగత సలహాదారుడు చంద్రశేఖర్, రాజు గాల్ల చిరంజీవి నరేష్ టిడిపి నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# పేదరిక నిర్మూలన కోసమే పి 4 మంత్రం

**అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



శాంతిపురం మండలం ఏప్రిల్ 10 మనం న్యూస్: ఆర్థిక అసమానతలు తగ్గించి, సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయి. స్వర్ణాంధ్ర - 2047 విజన్లోని పది సూత్రాల్లో మొదటిది.. జీరో పావర్టీ- పేదరిక రహిత సమాజం. పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన విధానమే ఈ పీ4 మోడల్ ను ఏర్పాటు చేసినట్టు అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ అంటే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో పాటుగా ప్రజలను కూడా భాగస్వామ్యం చేయడమే ఈ పీ4 ఉద్దేశం అని,దేశంలో ఇప్పటి వరకూ ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్య విధానం ఉండగా.. అందులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలనేదే సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన.దేశంలో సంపద సృష్టి జరుగుతున్నా అది కొందరి చేతుల్లోనే ఉండిపోతుంది. ఈ పీ4 విధానం అమలు చేస్తే అట్టడుగు వర్గాలు అభ్యున్నతికి తోడ్పడి ఫలితంగా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది.దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలంటే ఇదే మార్గమని జులైలో ఢిల్లీలో జరిగిన నీతి అయోగ్ సమావేశంలో చంద్రబాబునాయుడు ఈ విధానం గురించి ప్రతిపాదించారు.పేదరికం కారణంగా సమాజంలో ఏ ఒక్కరు వెనుక బడకుండా రాష్ట్రంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు, సామాజిక భద్రతను కల్పించడం, ఎటువంటి లింగ బేధం లేకుండా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అవకాశాలను కల్పించడం ఈ విధానం ముఖ్య ఉద్దేశం. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది జీవితాలు మారాయి. వీరి స్థితి గతులను మార్చేందుకు, సమాజాన్ని శక్తిమంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు పీ-4 విధానాన్ని తీసుకొచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం తోడైతేనే ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపు మాపాలనే లక్ష్యం నెరవేరుతుంది. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీ తో అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు.. అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనిచ్చి, పైకి తేవాలి.ఎవరు ఎక్కడ స్థిర పడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఓ కుటుంబానికో, సమూహానికో, గ్రామానికో, ప్రాంతానికో చేయూత అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు. పొరుగువారికి సాయం చేయడం ద్వారానే ఆయా వ్యక్తుల విజయాలకు సార్థకత చేకూరుతుంది. నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలిచ్చాయి. నాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ముందుకొచ్చి, అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు.నేడు కూడా అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిస్తున్నారు. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకొచ్చిన పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పీ-3) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు వెళ్లారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటికీ మన రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలో ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు ఒకటి నిర్మూలన పీ 4 ఒక ప్రధాన లక్ష్యం అని గౌనివారి శ్రీనివాసులు తెలిపారు.

# డాక్టర్స్ ప్రీమియర్ లీగ్-13వ ఎడిషన్ ఘనంగా ప్రారంభం

**పి ఈ ఎస్ వైద్య కళాశాలలో వార్షిక టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్**





కుప్పం, ఏప్రిల్ 10 మనం న్యూస్: పి ఈ ఎస్ వైద్యకళాశాల , కుప్పం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ డి పి ఎల్ 13వ ఎడిషన్ టోర్నమెంట్ ఏప్రిల్ 10, 2025 సాయంత్రం 4:00 గంటలకు పి ఈ ఎస్ క్రికెట్ గ్రౌండ్లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని డీన్ మరియు ప్రిన్సిపాల్ డా. హెచ్ ఆర్ కృష్ణ రావు ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది మధ్య ఐక్యత, ఆరోగ్యవంతమైన పోటీ మరియు స్నేహబంధాన్ని పెంపొందించేలా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశేషంగా స్పందన లభించగా, వివిధ కోర్సుల విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. వారి ప్రోత్సాహక నినాదాలతో గ్రౌండ్ వాతావరణం ఉల్లాసంగా మారింది. ఈ సారి పోటీలో రెండు పూల్లలో 10 జట్లు పాల్గొంటున్నాయి: భరత్'స్ ఫైర్హాక్స్,గణేష్'స్ గ్లాడియేటర్స్,తరుణ్'స్ లెజెండ్స్, సంతోష్'స్ సన్రైజర్స్ జయ కృష్ణ'స్ రాకర్స్ప్రవీణ్'స్ ఛాలెంజర్స్ పురుషోత్తమ్'స్ పాంథర్స్ తేజస్ %శ×% చరణ్'స్ సూపర్ కింగ్స్ అభయ్'స్ టస్కర్స్ ఈ కార్యక్రమాన్ని డా. హెచ్. ఆర్. కృష్ణ రావు, డా. శశి భూషణ్, డా. కల్యాణ్, డా. భరత్, డా. సంతోష్ గార్ల ఆధ్వర్యంలోని నిర్వాహక బృందం విజయవంతంగా నిర్వహించిందిఈ టోర్నమెంట్లో ఆటగాళ్లు తమ ప్రతిభను చాటడంతో పాటు, పి ఈ ఎస్ కుటుంబ సభ్యులంతా కలిసి ఈ క్రీడా పండుగను మరింత వైభవంగా మార్చారు. ఆటలో విజయానికంటే బంధుత్వం, ఐక్యత ముఖ్యమని ఈ టోర్నీ చూపిస్తోందని అన్నారు

# ఐసిడిఎస్ పిచ్చటూరు ప్రాజెక్టులో పోషన్ పక్వాడ అవగాహన కార్యక్రమం




ఏప్రిల్ 10 మనం న్యూస్ నారాయణవనం: నారాయణవనం మండల పరిధిలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రముఖ్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాగసుధ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రముఖ్యత వెయ్యి రోజుల సంరక్షణ మరియు పోషక ఆహార లోపం గురించి వివరించారు. అనంతరం సూపర్వైజర్ శ్రీమతి బేబీ అంగన్వాడీ కార్యకర్తలకు కేంద్ర మహిళా శిశు సంకమ శాఖ వారు ప్రవేశపెట్టిన పోర్షన్ పక్వాడ కార్యక్రమం ఏప్రిల్ 8వ తారీకు నుండి 22వ తారీకు వరకు జరుగుతుంది అని తెలిపారు అనంతరం పోషణ్ బి పడాయి బి కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు అయిన గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సూపర్వైజర్ బేబీ మాట్లాడుతూ పోషణ్ బి అంటే బిడ్డ యొక్క ఆహారము ఆరోగ్యం అని పడాయి అంటే చదువు అని అంగన్వాడీ టీచర్ అమ్మతో సమానమని పిల్లలతో సన్నిహితంగా ఉండి వారి అభివృద్ధికి తోడ్పాటుగా ఉండాలని తెలియజేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల కేవలం పోషణకు మాత్రమే కాకుండా మెరుగైన విద్యను అందించే కేంద్రాలుగా కూడా పరిణమించాలని తెలిపారు ఈ కార్యక్రమం యొక్క ప్రథమ కర్తవ్యం ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య అని తెలిపారు ఈ శిక్షణలో ప్రతి అంగన్వాడీ కేంద్రంలోని ప్రతి బిడ్డకు రోజుకు కచ్చితంగా రెండు గంటలు సేపు కార్యకర్త నాణ్యమైన విద్యను ప్రతి బిడ్డకు రోజు కచ్చితంగా రెండు గంటలసేపు కార్యకర్త నాణ్యమైన విద్యను ప్రతి బిడ్డకు తప్పనిసరిగా అందించవలసినదిగా తెలిపారు శిక్షణలో వీటికైన మెలకువలు బోధించినన్నట్లు సూచించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ. ఆరోగ్యశాఖ అధికారిని రాగ సుధా. హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ప్రోగ్రాం అసోసియేట్ జె రామకృష్ణ. అంగన్వాడీ టీచర్లు జయసుధ. రమాదేవి. నాగభూషణం. నరసమ్మ. వాణి మరియు గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి



జిల్లాలోని మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి పొగాకు.పసుపు.కొబ్బరి. తరహాలో మామిడి రైతులకు కూడా ప్రాదాన్యత కల్పించెందుకు ప్రభుత్వం చొరవ తీసుకొని జిల్లాలో మామిడి రైతులకు ప్రత్యేక మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలని ప్రతియేటా సీజన్లో మామిడి రైతులను వ్యాపారస్తులు. జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారంతా ఏకమై సిండికేట్ గా మారి .మామిడి రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించకుండా వారివారి స్వలాబాల కోసం మామిడి రైతులను నిలువునా ముంచేస్తున్నారు .ప్రతి యేటా సీజన్లో కాయలు కోత కొచ్చే సమయంలో దొరికిన కాడికి దోచుకోవడమే వారికి వెన్నతో పెట్టిన విద్య .ఈ నేపధ్యంలో మామిడి రైతులు పంటలకు వేలకు వేలు అప్పులు చేసి సంవత్సరం పొడవునా తోటలను దున్నకాలకు.మందుల పిచికారీ. ఎరువులు.కూలీల కర్చులు.తదితర పెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వీటిమీదనే ఆధారపడి వారి కుటుంబాలను పోషించు కుంటున్నారు సకాలంలో పంట చేతికొచ్చే సమయంలో సిండికేట్ వ్యాపారం వలన ప్రతి సంవత్సరం రైతులకు గిట్టుబాటు ధరలు లేక మామిడి రైతులకు కుచ్చు టోపీ పెడుతున్నారు. రైతులు పంటలకు పెట్టిన ఖర్చులు కూడా రాకుండా పూర్తిగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారు. మరికొందరు పంట పెట్టుబడులకు తీసిన అప్పులను కూడా కట్టలేక అప్పులపాలై అలమటిస్తున్నారు. మరికొందరు అప్పుల బాధలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి మామిడి రైతులకు ప్రాధాన్యత కల్పించెందుకు ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ప్రత్యేక మ్యాంగో బోర్డును ఏర్పాటు చేపట్టి జిల్లాలోని మామిడి రైతులను ఆదుకోవాలని. అలాగే జిల్లాలో మామిడి పరిశ్రమలలో తయారయ్యే పండ్ల జ్యూస్ లను తిరుపతి తిరుమల దేవస్థాన దర్శనానికి దేశ విదేశాల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు మామిడి జ్యూస్ ప్యాకెట్లను దేవస్థానం వారి ఆధ్వర్యంలో అందజేయడం వలన భక్తులకు చల్లని పానీయాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిది. అదేవిధంగా రాష్ట్రంలో అనేక దేవాలయాలకు .మరియు ప్రభుత్వ పాఠశాలలకు. అంగన్వాడీలకు .మధ్యాహ్నం భోజన పథకం ద్వారా పిల్లలకు ఆహారంతో పాటుగా మామిడి పానీయాలను ప్రభుత్వం ద్వారా సరఫరా చేయడం వలన పిల్లలు స్కూళ్లకు తప్పక వెళ్తారు పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారు .ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుంది. ఇటు మామిడి రైతులకు ప్రాదాన్యత కల్పించినవారౌతారు .కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మామిడి రైతులకు ప్రాదాన్యత కల్పించెందుకు ప్రభుత్వం చొరవ చూపి పొగాకు.పసుపు.కొబ్బరి. తరహాలో మామిడి పళ్ళకు కూడా ప్రత్యేక మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలనీ ఎప్పటి నుంచో రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతునాయకులు ఏళ్ళ తరబడి ప్రభుత్వానికి నివేదికలను ఇస్తున్నా ఇంతవరకు ఏ ప్రభుత్వాలు వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మామిడి రైతులు పూర్తిగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు పాలకవర్గాల వారు తప్పక చర్యలు తీసుకుని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళి వెంటనే పరిష్కరించాలని.చిత్తూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఉమాపతి నాయుడు డిమాండ్ చేశారు. అలాగే పొగాకు వేసుకోవడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు ఇటువంటి పొగాకును ప్రభుత్వం ప్రోత్సహించి పొగాకు బోర్డును ఏర్పాటు చేశారు అదేవిధంగా ప్రతియేటా సీజన్లో వచ్చే మామిడి పళ్ళను చంటిపిల్లల నుంచి పెద్దలు.వయో వృద్దుల వరకు అందరూ నోరూరించే మన చిత్తూరు జిల్లాలో పండించే మామిడి పళ్ళను అందరూ ఆహ్లాదకరంగా తినడమే కాకుండా జ్యూస్ రూపంలో కూడా తీసుకోవడంతో అందరికి ఆరోగ్యంగా ఉంటుంది ఈ మామిడి పళ్ళను చాలా అద్భుతంగా ఇష్టపడుతారు ఇలాంటి మామిడి పళ్ళకు ప్రభుత్వాలు ఏళ్లతరబడి ఎందుకు మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయలేక పోతున్నారో అర్థం కావడం లేదని. చిత్తూరు జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమాపతి నాయుడు ఆరోపించారు.

## ఎస్.ఎస్.బి మెడికేర్ ను సందర్శించిన సి.పి.ఐ. నారయణ



తిరుపతి ఏప్రిల్ 10 మనం న్యూస్ : తిరుపతి తిలక్ రోడ్డులో గల ఎస్.ఎస్.బి మెడికేర్ సంస్థను సి.పి.ఐ. జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ కె. నారయణ సందర్శించిన్నారు, వారికి ఎస్ ఎస్ బి మెడికేర్ అధినేత కె.వి. చౌదరి, లోకేష్ చౌదరి పుష్పగుచ్ఛముతో స్వాగతం పలికి, దుశ్యాలువాల తో సన్మానించిన్నారు.ఈ సందర్భముగా నారయణ మందుల షాపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తగ్గింపు( డిస్కౌంట్) ధరలతో ప్రజలకు సేవచేయడం మంచిదే, అదేవిధముగా జనరిక్ మందులు మరింత తక్కువ ధరలకు ప్రజలకు అందజేయాలని సూచించారు. జనరిక్ మందుల ప్రభుత్వం ఆదరించాలని కోరారు. పేదలకు జనరిక్ మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని మెడికల్ షాపుల్లో జనరిక్ మందులు. ఎస్ బి బి కేర్ మెడికల్ లో సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హాజరయ్యారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించిన కే నారాయణస్వామి



వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 10: వెదురుకుప్పం మండలం మాంబేడు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి గోవర్ధన్ రెడ్డిని రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి కే నారాయణస్వామి గురువారం తన స్వగృహం లో బండి గోవర్ధన్ రెడ్డి ని కలిసి పరామర్శించడం జరిగింది. తన ఆరోగ్య సమస్యను ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి నారా స్వామి వెంట మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, జడ్పిటిసి సభ్యులు సుకుమార్, వైస్ ఎంపీపీ బట్టే సుబ్రహ్మణ్యం, గణపతి రెడ్డి, పెద్దిరెడ్డి, బుజ్జా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమ సుందర్ రెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు శివాజీ, మాజీ యువత అధ్యక్షులు నరేష్ రెడ్డి, జగదీష్ రెడ్డి, వెంకటేష్, యనమల మంద నాగరాజు, మాజీ సర్పంచ్ గోవిందు, శంకర్ రెడ్డి, వెంకటాచలం, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ లో పైపులైను ఏర్పాటు.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 10,మనం న్యూస్. పట్టణంలోని రాజీవ్ నగర్ ఎస్టి కాలనీ లో గురువారం పైపులైను ఏర్పాటు చేశారు. ఇటీవల కాలనీ వాసులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కి కాలనీ లో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అందుకు స్పందిన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వాటర్ పైపులైను ఏర్పాటు చేసి ఆ కాలనీవాసులకు నీళ్లు సౌకర్యం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ గత రెండు నెలలకు ముందు రాజీవ్ నగర్ నందు రెండు బోర్లు కూడా వేయడం జరిగిందని తొందర్లో రాజీవ్ నగర్ నందు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, శేఖర్, రాజీవ్ నగర్ కాలనీ వీఆర్వో రాజీవ్నగర్వాసులుగురవయ్య ,సురేష్ అమరావతిమ్మ , తులసమ్మ, అరుణ్, శివ ,చెంచయ్య, రమేష్, ఎస్టి కాలనీవాసులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో పురుషోత్తం



వెదురు కుప్ప. మనం న్యూస్ ఏప్రిల్ 10 : వెదురు కుప్పం మండలం ఆళ్ళమడుగు గ్రామ పంచాయతీ నందు పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో పురుషోత్తం వెంట స్థానిక సర్పంచ్ నవనీతమ్మ కుమారుడు దామోదర్ రెడ్డి, ఉన్నారు. పంచాయతీ ప్రధాన మోహన్, మునిరాజు, రహదారికి మరియు అంతర్గత రహదారులకు ఇరువైపులా ఉన్న ముళ్ల కంపలు, పొదలు చెత్త కుప్పలను పేడ దిబ్బలను తొలగించడం జరిగింది. ఈ పారిశుద్ధ్య పనులను స్థానిక సర్పంచ్ నవనీతమ్మ కుమారుడు దామోదర్ రెడ్డి, మాట్లాడుతూ ఆళ్ల మడుగు పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామని నా దృష్టికి గ్రామస్తు తీసుకొని వస్తే వెంటనే ఎంపీడీవో పురుషోత్తం దగ్గరికి తీసుకు వెళ్తానని గ్రామస్తులకు తెలియజేశారు. ఎంపీడీవో వెంట మహిళా పోలీస్ అమృత, వెల్పర్ అసిస్టెంట్ సుజల, రైతు భరోసా కేంద్రం దేవేంద్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతుతో నే పోరాటాలు



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10,మనం న్యూస్: ప్రజలు ఇస్తున్న ఆర్థిక, నైతిక మద్దతుతో ప్రజా క్షేత్రంలో అలుపెరగని పోరాటాలు చేస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య అన్నారు. మే 8న తిరుపతిలో ప్రారంభం కానున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాల విజయవంతం కోసం గురువారం పట్టణంలో ఆర్థికవిరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. జోలి పట్టి ఆర్థిక,నైతికసహకారాన్నిఅందించాలని ప్రజలను అర్థించారు. సిపిఎం ఆర్థిక విరాళాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన, మద్దతు లభించిందనీ, ఇదే ఆదరాభిమానాలు భవిష్యత్తు పోరాటాలకూ ఉండాలని పుల్లయ్య కోరారు. ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, గురునాథం, రాధమ్మ, సుబ్రమణ్యం, ప్రసాద్, ప్రవళ్ళిక, రాజా తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో జనసేన ఆధ్వర్యంలో అన్నదానం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 10,మనం న్యూస్. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో గురువారం అన్నదానం చేశారు. బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, రిటైర్డ్ ఎమ్మార్వో చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, వెంకటరమణ యాదవ్, దినేష్ సురేష్, లక్ష్మణ్, ముని చంద్ర,దినేష్ సాయి, చందు, నవీన్, వెంకటయ్య, రాజా, లక్ష్మి, రాజ్యలక్ష్మి,శారద, గాయత్రి ,బత్తేమ్మ, పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని



కాణిపాకం ఏప్రిల్ 10 మనం న్యూస్ శ్రీ స్వామివారిని దర్శించుకున్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని , స్వామి వారి దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటం అందజేసిన ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## టాయిలెట్లు మరియు కళ్యాణ కట్ట పరిశుభ్రతపై తనిఖీలు ఈవో పెంచల కిషోర్



కాణిపాకం ఏప్రిల్ 10 మనం న్యూస్ శ్రీ స్వామివారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెంచల కిషోర్ ఈరోజు దేవస్థానం పరిసర ప్రాంతాల్లోని టాయిలెట్ మరియు కళ్యాణకట్ట బస్టాండ్ ప్రాంతాల్లో పరిశుభ్రతపై నందు తనిఖీలు నిర్వహించడం జరిగింది, ఎప్పటికప్పుడు టాయిలెట్లను పరిశుభ్రపరుస్తూ ప్రత్యేక దృష్టి నిర్వహించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు, కళ్యాణ కట్ట నందు చురకలు భక్తులకు గుండ్లు కొట్టేటప్పుడు పరిశుభ్రత పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకట నారాయణ, ఇంజనీరింగ్ ఏ.ఇ లు తదితరులు పాల్గొన్నారు.

## అనుపల్లెలో ఈదురు గాలుల వర్షం

### నెమ్మళ్ళగుంటపల్లిలో కొబ్బరి చెట్టు లో పిడుగు.



రామచంద్రపురం: ఎండ తీవ్రతతో వెలవలలాడుతున్న ప్రజలకు వరుణదేవుడు కరుణించి గురువారం సాయంత్రం ఆర్సీపురంలో అనుపల్లి, వేప కుప్పం గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ప్రజలు అబ్బా కరుణించిన వరుణదేవుడు అంటూ... ఊపిరి పీల్చుకున్నారు. ఎండ తాపానికి చిరుజల్లులు ఉపశమనం కలిగించాయి. ఈ నేపథ్యంలో నెమ్మల్లగుంటపల్లి గ్రామ సమీపంలోని పొలంలో ఉన్న కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. దీంతో కొబ్బరి చెట్లు మంటలు చెలితేగాయి. కొబ్బరి చెట్టులో పిడుగు పడి చెలరేగిన అగ్గి మంటలను పలువురు కెమెరాలో వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిరుజల్లులకు గ్రామంలో చిన్నారులు వాన వాన వల్లప్ప అంటూ వర్షంలో తడుస్తూ చిందులు వేస్తూ ఆనందంగా ఆడుకున్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో బలోపేతం....



చంద్రగిరి, ఏప్రిల్ 10 మనం న్యూస్ : చంద్రగిరి భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ క్రియాశీలక సభ్యుల సమావేశం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో తీసుకొని వెళ్లాలని చర్చించారు. గురువారం స్థానిక వైయస్సార్ కళ్యాణ మండపంలో అసెంబ్లీ క్రియాశీలక సభ్యుల సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు మరియు జిల్లా బిజెపి అధ్యక్షుడు మంచి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకట ముని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశం సభ అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం యాదవ్ అధ్యక్షత వహించారు జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి కేంద్ర అభివృద్ధి పథకాలు మరియు రాష్ట్ర సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో తీసుకుని వెళ్లాలని సూచించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ రానున్న సానికేతర ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు బిజెపి పార్టీని బలోపేతం చేయాలని అదేవిధంగా సానికేతర ఎన్నికల్లో అభ్యర్థులు నిలబెట్టి గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలచంద్రశేఖర్, హరినాథ్ రెడ్డి, శ్రీధర్ బాబు, చైతన్య, రెడ్డి, సునీల్ కుమార్, దీన దయాల్ నాయుడు, దొరస్వామి, కృష్ణమూర్తి, జనార్దన్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, ఈశ్వర్, లక్ష్మీదేవి, లక్ష్మీదేవి, బిజెపి సీనియర్ నాయకులు ముని గంగిరెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణానికి కోటి తలంబ్రాలు సమర్పణ





ఒంటిమిట్ట/తిరువతి,ఏప్రిల్10,మనం న్యూస్: ఒంటిమిట్టలో శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీ కృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను గురువారం సమర్పించారు. మొత్తం 120 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద సూపరింటెండెంట్ హనుమంతయ్య, అర్చకులు శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు. ఈ తలంబ్రాల కోసం మూడు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, మూడు ఏళ్లుగా అయోధ్యకి, 8 ఏళ్లుగా ఒంటిమిట్ట రామునికి కల్యాణోత్సవం సందర్భంగా అందజేస్తున్నామని కళ్యాణ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇతర అధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేడుకగా శ్రీసుందరసిద్ధివినాయక ఆలయ కుంభాభిషేకం

**కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే అధిమూలం.**



సత్యవేడు, ఏప్రిల్ 10,మనం న్యూస్: సత్యవేడు పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో వెలసిన శ్రీసుందర సిద్ధివినాయక ఆలయంలో గురువారం కన్నుల పండుగ కుంభాభిషేక వేడుకలు నిర్వహించారు.శ్రీసుందర సిద్ది వినాయక ఆలయం నిర్మించి 14 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంతో పాటు కొత్తగా గోపురం, స్వామివారికి వెండి కవచం,కలస నిర్మాణం వంటి పనులను ప్రస్తుతం పూర్తిచేశారు. ఈ క్రమంలో ఆలయ నిర్వాహకులు కుంభాభిషేక మహోత్సవాలను నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా రుత్వికులు కుంభాభిషేక ప్రక్రియను ప్రారంభించారు.ఎమ్మెల్యే ఆదిమూలం, ఆసుపత్రి కమిటీ సభ్యులు,దాతలకు నిర్వాహకులు సాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి రిత్వికులు ఆశీర్వదించారు.అనంతరం భక్తుల నామస్మరణలు,మంగళ వాయిద్యాలు మారుమోగుతుండగా రుత్వికులు గణేష్ శర్మ, సుధాకర్ శర్మ,బాలసుబ్రమణ్యం శర్మ,నవీన్ కుమార్ శర్మ బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండంలో పూజలు జరిపిన 24 కలశ జలాలతో ఆలయ శిఖర గోపురాలకు పూజలు నిర్వహించి కుంభాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోనే నాయుడు మెస్ అధినేత సంతోష్ కుమార్ ఉభయ దాతగా వ్యవహరించి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమంని ర్వహించారు. కార్యక్రమం లో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి సురేష్,టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, శివానందం,శశిమోహన్ నాయుడు,ఎంపిటిసి బాల సుందరం రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణం.. కమనీయం..

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.**





రామచంద్రపురం: శ్రీరామనవమి వేడుకల సందర్భంగా మండలంలో శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగాయి. గురువారం మండలంలోని అనుపల్లి, కొత్త కండిక గ్రామాలలో శ్రీ రామ మందిరాల వద్ద శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతా సమేత రామ లక్ష్మణ, హనుమంతుని ఉత్సవ పీఠంపై అధిష్టింపజేసి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం మహిళలకు పసుపు, కుంకుమ, బొందారాలను అందజేశారు. కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని నూతనంగా నిర్మిస్తున్న గుండోడు కణం రోడ్డును పరిశీలించి, కళ్యాణోత్సవంలో పాల్గొని శ్రీ సీతారాముల స్వాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మ్రొక్కులు తెచ్చుకున్నారు. కళ్యాణోత్సవం మాజీ ఎంపీపీ టీ కేశవులునాయుడు కుటుంబ సభ్యులు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాణయోగా పీఠాధిపతి కైలాస్ గురూజీ, ఈ.ఉమాపతి నాయుడు జనార్దన్ చౌదరి, కోరా హరి ప్రసాద్, రాజమాణిక్యం నాయుడు, చంద్రమౌళి నాయుడు, మునిరత్నం నాయుడు, కే నరసింహారెడ్డి, కే ముద్దుకృష్ణారెడ్డి, ధనంజయులు, బాల వీరయ్య, గ్రామస్తులు భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయ షాప్ రూముల వేలంపాట రద్దు

**ఏప్రిల్ 30 నాటికి షాపురూంలు ఖాళీ చేయిస్తాం**



బి.కొత్తకోట ఏప్రిల్ 10 మనం న్యూస్ : పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర గంగమ్మ ఆలయానికి సంబంధించిన షాప్ రూముల వేలంపాటను రద్దు పరిచినట్లు గురువారం దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.గత కొన్ని సంవత్సరాల నుంచి ఎవరికి తెలియకుండా దేవదాయ శాఖ అధికారులతో గుర్తుచప్పుడు కాకుండా కొందరు వ్యక్తులు రెన్యువల్ చేసుకుంటూ వేలంపాట నిర్వహించినట్లు చూపుతూ షాప్ రూముల్లో తిష్ట వేశారు.ఈ విషయాన్ని మూడు సంవత్సరాల క్రితం ఒక పత్రిక విలేకరి దేవదాయ శాఖ కర్నూల్ కమిషనరుకి తెలియజేశారు.అప్పుడు దేవాదాయ శాఖ అధికారులు బహిరంగ వేలం వేశారు.దీంతో నెలకి 200 వందల చొప్పున దేవాదాయ శాఖ షాప్ రూములకు అద్దెలు చెల్లించేవారు.ప్రజలతో పోటీపడి మరి దేవాదాయ శాఖకు అధిక ఆదాయం చేకూర్చేవారు.గతంలోని వారే షాపులు దక్కించుకున్నారు.ఇప్పుడు మళ్లీ మూడేళ్ల కాల వ్యవధి ముగియడంతో షాప్ రూములు అద్దెకు ఇచ్చేందుకు వేలం పాటను నోటిఫికేషన్ విడుదల చేశారు.ఈ వేలంపాటకు వచ్చిన ప్రజలు మేము వేలంలో పాడుకున్నా కూడా గతంలో షాపులు ఉన్న వారు రూములు ఖాళీ చేయకుండా కాలం గడుపుతారని ఆరోపించారు.దీంతో మేము ఎందుకు వేలంపాటలో పాల్గొని షాప్ రూంల వేలంపాటలో పాల్గొని పాడి డబ్బులు చెల్లించి,షాప్ రూములు ఖాళీ చేయక,డబ్బులు కట్టిన మేము నష్టపోవాలని పలువురు ప్రజల ఆరోపిస్తున్నారు.షాప్ రూములు ఖాళీ చేపించి వేలంపాట నిర్వహించాలని డిమాండ్ చేశారు.దీంతో వేలంపాట పాల్గొనే వచ్చిన వారిపై గత కొన్ని సంవత్సరాలుగా ఉంటున్న మాకే రెన్యువల్ చేయాలని కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.గుడి అభివృద్ధికి దూప,దీప,నైవేద్యాలుకి గండి కొడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గుట్టు చప్పుడు కాకుండా రెన్యువల్ చేసుకుంటున్న వారికి లీగల్ నోటీసులు ఇచ్చి షాప్ రూములు ఖాళీ చేపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.అలాగే బి.కొత్తకోటలోని దేవాదాయ శాఖ చెందిన అన్ని భూములను మరియు షాప్ రూములకు బహిరంగ వేలం వేసేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.దీనిపై దేవాదాయ శాఖ ఈవో మునిరాజు మాట్లాడుతూ ఏప్రిల్ 30 నాటికి అన్ని షాపు రూములు ఖాళీ చేయించి షాప్ రూములకు సంబంధించిన వేలంపాట నిర్వహిస్తామని వేలంపాటకు వచ్చిన ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశి కుమార్,దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు..

**ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు.**

**వాహనదారులు పోలీసు శాఖకు సహకరించాలి.**

**జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు**



రాయచోటి, ఏప్రిల్ 10, మనం న్యూస్: ఈ శుక్రవారం కడప జిల్లా ఒంటిమిట్ట లో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, రేణిగుంట రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ గారు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ట్రాఫిక్ మళ్ళింపు ఈ నెల 11 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి, 12 వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటల వరకూ అమలులో ఉంటుందని ఎస్పీ గారు తెలిపారు. భక్తుల వాహనాలు మినహా ఎలాంటి ఇతర వాహనాలు అనుమతించరని జిల్లా ఎస్పీ తెలిపారు. వాహనాల దారి మళ్లింపు వివరాలు. కడప నుండి తిరుపతి వైపు వెళ్లే వాహనాలు. కడప నగరం ఊటుకూరు సర్కిల్, వయా గువ్వలచెరువు, రాయచోటి మీదుగా తిరుపతి వెళ్ళాలి.తిరుపతి నుండి కడప వైపు వెళ్లే అన్ని వాహనాలు, తిరుపతి నుండి, వయా భాకరాపేట, పీలేరు, రాయచోటి మీదుగా కడపకు చేరుకోవాలి. రైల్వే కోడూరు-రాజంపేట వైపు నుండి కడపకు వెళ్లే వాహనాలను, రాజంపేట నుండి రాయచోటి మీదుగా దారి మళ్లింపు చేసినట్లు ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఓ ప్రకటనలో తెలిపారు.

## టిడిపి కార్యకర్త నాగభూషణం నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని



చంద్రగిరి ఏప్రిల్ 10 మనం న్యూస్ :చంద్రగిరి మండలం పరిధిలోని డోర్నగంబాల పంచాయతీ డోర్నగంబాల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నాగభూషణం నూతన గృహ ప్రవేశానికి స్తానిక నాయకులతో కలిసి గణపతి హోమం పూజలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. అనంతరం కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోడోర్నగంబాల హెల్త్ క్లినిక్ సిబ్బంది మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పులివర్తి నాని కలిశారు.లి హెల్త్ క్లినిక్ లోని కరెంటు మీటర్, వాటర్ సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకువచ్చిన సిబ్బంది.తక్షణమే స్పందిస్తూ అధికారులతో మాట్లాడి.... త్వరగతన సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా, రమేష్ రెడ్డి, రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి

**ప్రజాసమస్యలను సకాలంలో పరిష్కరించాలి**

**అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశం**





బి.కొత్తకోట ఏప్రిల్ 10 మనం న్యూస్: పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని,ప్రజాసమస్యలను సకాలంలో పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.గురువారం తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలానికి చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఉద్యానవన సహాయకులతో వ్యవసాయం మరియు ఉద్యానవన పంటలపై సమావేశం నిర్వహించారు.మండలంలో ఎంత విస్తీర్ణంలో ఏయే వ్యవసాయ ఉద్యాన పంటలు సాగవుతున్నాయి,పంటకాలం,పంటల దిగుబడి,చీడపీడల నివారణ,యాజమాన్య పద్ధతులపై రైతులకు అందిస్తున్న సేవలు,అవగాహన కార్యక్రమాలు తదితరాలపై సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై తగుసూచనలు కలెక్టర్ జారీ చేశారు.వేసవిలో నీటి ఎద్దడి వల్ల వ్యవసాయ ఉద్యాన పంటలు ఎండిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు,పాటించాల్సిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.అలాగే పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తుల పరిష్కారం,రెవెన్యూ రీ సర్వే సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కారం తదితరాలపై కూడా రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా బి.కొత్తకోట మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం అనంతరం క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు.మండలంలోని బూచుపల్లి గ్రామంలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా రైతు ఎస్.నగేష్ బాబు పాలీహౌస్ లో చేపట్టిన గులాబీ పూల సాగును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిశీలించారు.ఈ సందర్భంగా పూలసాగు,నిర్వహణ ఖర్చులు,ఆదాయాలపై రైతును కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.40 లక్షల అంచనాతో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా రోజాపూల సాగును చేపట్టినట్లు రైతు కలెక్టరుకు వివరించారు.పథకంలో భాగంగా 50 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు.అలాగే బీరంగి గ్రామంలో మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న టమోటా మిరప పంటలను కూడా కలెక్టర్ పరిశీలించి అధికారులు రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన,పూల సాగు రైతులందరూ అభివృద్ధి చెందాలని కలెక్టర్ రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ అజారుద్దీన్,ఎంపీడీవో,దిలీప్ కుమార్,ఉద్యానవన శాఖ అధికారులు,వివిధ శాఖల మండల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

### గ్యాంగ్ వార్ నిందితులను అరెస్టు చేసి

# మీడియా ముందు హాజరు పరిచిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



రాయచోటి, ఏప్రిల్ 10,మనం న్యూస్.: ఇటీవల కాలంలో రాయచోటికి పట్టణంలోని అర్ధరాత్రి శివాలయం సర్కిల్ వద్ద జరిగిన గ్యాంగ్ వార్ నిందితులను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి లు గురువారం మీడియా ముందు హాజరు పరిచారు ఎస్పీ విద్యార్థులు మాట్లాడుతూ అమ్మాయి విషయంలో రెండు సంవత్సరాల క్రితం రెండు వర్గాల మధ్య వివాదం తలెత్తిందని తెలిపారు ఘర్షణకు పాల్పడ్డ మొత్తం 24 మంది నిందితులలో 9 మందిని అరెస్టు చేశామని మిగతా 15 మంది కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. దాడిలో ఉపయోగించిన ఇనుప రాడ్లు, చైన్లు,కర్రలు,9 సెల్ ఫోన్ లను నిందితుల నుంచి స్వాధీన పరచుకున్నట్లు వెల్లడించారు. రాయచోటి పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారనైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రాయచోటి అర్బన్ సీఐ వెంకట చలపతి మరియు అర్బన్ ఎస్ఐ అబ్దుల్ జహీర్ లు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులకు ధ్యాన శాస్త్రం మీద అవగాహన కార్యక్రమం





తిరుపతి,ఏప్రిల్10,మనం న్యూస్: ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు వైద్య విద్యార్థులకు ధ్యాన శాస్త్రం మీద అవగాహన కార్యక్రమాన్ని ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ధ్యాన శాస్త్ర ఉపాధ్యాయులు, ఫౌండర్, బ్రత్, ఎనర్జీ హెల్త్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మరియు అగ్రెత్య పిరమిడ్ ధ్యాన ఆశ్రమం,ఇంటర్నేషనల్ స్పిరిచువల్ సైన్స్ టీచర్ ఫౌండర్ మాస్టర్ ప్రదీప్ విజయ్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఆయన మాట్లాడుతూ "లిధ్యానం అంటే ఏమిటి?"

ధ్యానం అనేది కేవలం, మన వికృత మనస్సులను శాంతపరచడం. ఇది మన అంతర్గత ఇంద్రియాలను సక్రియం చేస్తుంది మరియు స్వంత గొప్ప వాస్తవికతను అన్వేషిస్తుంది.ధ్యానం జపం కాదు, ధ్యానం ప్రార్థన కాదు, సరళంగా చెప్పాలంటే, 'మీ శ్వాస శక్తితో ఉండండి'. మన మనస్సు ఎక్కువ లేదా తక్కువ ఖాళీగా ఉన్న తర్వాత, మన చుట్టూ ఉన్న విశ్వ శక్తిని మరియు విశ్వ సమాచారాన్ని స్వీకరించే అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాము. ఇది మంచి ఆరోగ్యానికి దారి తీస్తుంది మరియు ఆలోచనా ప్రక్రియలలో సంపూర్ణ స్పష్టత, ఆహ్లాదకరమైన జీవితానికి దారి తీస్తుంది.! ధ్యాన శాస్త్రం అన్ని ఇతర శాస్త్రాలకు తల్లి. ఇది మానవత్వంలోని విభజించబడిన అన్ని విభాగాలను ఏకం చేస్తుందిలిధ్యాన శాస్త్రం" ధ్యానం సాధన చేయడం చాలా చాలా సులభం. ధ్యానం అంటే హాయిగా కూర్చుని, చేతులు కట్టుకుని, కళ్ళు మూసుకుని, సహజమైన శ్వాస ప్రక్రియను గమనిస్తూ.. మంత్రాలు జపించకుండా.. భగవంతుని, విగ్రహాన్ని లేదా గురువును స్మరించుకోవడం. సహజంగా జరిగే శ్వాసను స్పృహతో గమనించడం చేతిలో ఉన్న పనిమనం శ్వాసతో ఉన్నప్పుడు, మనస్సు ఖాళీ అవుతుంది. మనస్సు ఎంత ఖాళీగా మారుతుందో, ధ్యానం ద్వారా కాస్మిక్ ఎనర్జీని పెంచడంతో మనం విశ్వశక్తిని పొందుతాము. మనం రిలాక్స్‌గా, ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉంటాము. ధ్యానం ఎవరైనా, ఏ వయసులోనైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా చేయవచ్చు. అయితే, ప్రతిరోజూ క్రమం తప్పకుండా ధ్యానం చేయడం చాలా ముఖ్యం అని లిఈ సందర్భంగా ఆయన వైద్య విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించి ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ విభాగాధిపతులు, యు జి వైద్య విద్యార్థులు, వైద్య కళాశాల సిబ్బంది, బ్రీత్, ఎనర్జీ హెల్త్ ఫౌండేషన్, మరియు పిరమిడ్ ఆశ్రమం దేవరాజు నాయుడు, సీనియర్ మాస్టర్ రాంజీ, మల్లీశ్వరి ఉపాధ్యాయురాలు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ.వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు తిరుపతి పర్యటన ఖరారు

**ఏప్రిల్ 12న తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న పూర్వ ఉపరాష్ట్రపతి**






తిరుపతిటౌన్, 10 ఏప్రిల్,మనం న్యూస్:భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తిరుపతి పర్యటన ఖరారైనట్లు, పూర్వ ఉపరాష్ట్రపతి కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది. ఏప్రిల్ 12, 13 తేదీల్లో ఆయన తిరుపతిలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఏప్రిల్ 12 ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరి ఉదయం గం. 7.45 ని.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఉదయం గం. 10-00 ని.లకు పట్టణం లోని కచ్ఛపి ఆడిటోరియంలో "ఒకే దేశం - ఒకే ఎన్నిక" సెమినార్ లో ప్రసంగిస్తారు. సాయంత్రం గం. 5-00 ని.లకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో హాస్టల్ బిల్డింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం గం. 6-00 ని.లకు జాతీయ సంస్కృత విద్యాలయంలోని ఇండోర్ ఆడిటోరియంలో గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఏప్రిల్ 13వ తేదీ ఉదయం గం. 8-20 ని.లకు రేణిగుంట విమానాశ్రయం నుంచి హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం...





రేణిగుంట:ఏప్రిల్10,మనం న్యూస్ ప్రతినిధి: రేణిగుంట మండలంలోని కుర్ర కాలువ,అడుసు పాళ్యం గ్రామల నడి బొడ్డులో వెలసిన వెలసిన శ్రీరాముల స్వామి ఆలయంలో గురువారం స్వామి కళ్యాణోత్సవాన్ని ఇరు గ్రామాల పెద్దలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీరాముల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులందరూ కలసి సీత రాముల కళ్యాణోత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాణిమ్మ, ఎంపీటీసీ భాస్కర్, కుర్ర కాలువ వేణు మణికంఠ రాజేష్ గురువారెడ్డి గోపి నాగరాజు గురవయ్య కిరణ్ ధనుంజయలు శోభనాద్రి కణజాక్షుడు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 న చిత్తూరు జిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు



కుప్పం ఏప్రిల్ 10 మనం న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, రామకుప్పం లో ఈ నెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు చిత్తూరు జిల్లా సబ్ జూనియర్ బాలురు మరియు బాలికలకు షూటింగ్ బాల్ జట్లు ఎంపిక చేయనున్నట్లు షూటింగ్ బాల్ జిల్లా చైర్మన్ మహేశ్, ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్, వైస్ ప్రెసిడెంట్ లోకానాధం, సెక్రటరీ వేణుగోపాల్, జాయింట్ సెక్రటరీ జబిర్, స్వాతి, సభ్యులు వేణు, సబితా తెలిపారు. ఎంపికైన జట్లను ఈ నెల 26, 27 తేదీలో మదనపల్లి లో జరగబోయే అంతర్ జిల్లా పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక కు వచ్చు క్రీడాకారులు 01.04.2008 తరువాత పుట్టిన వారు అయి ఉండాలి . ఎంపికకు వచ్చు క్రీడాకారులు ఆధార్ తప్పక తీసుకురావాలి అని వివరాలకు 6301831236,9618330565ను సంప్రదించాలని కోరారు.

## నవధాన్యాల సాగు శ్రేయోదాయకం




చౌడేపల్లి ఏప్రిల్ 10 మనం న్యూస్: నవధాన్యాల సాగు శ్రేయోదాయకమని వెలుగు ఏపిఎం సుబ్రహ్మణ్యం అన్నారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రైతు సాధికారత సంస్థ ఆధ్వర్యంలో నవధాన్యాల సాగుపై రైతు సమాఖ్య వెలుగు మహిళలకు అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మండల వ్యాప్తంగా 146 రైతు మిత్ర సంఘాలు కాగితలో మహిళా రైతులు ఉన్నారన్నారు వారందరికీ ప్రతినెల నవధాన్యాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు ప్రకృతి వ్యవసాయంతో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించడం వల్ల సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు అనంతరం ప్రకృతి వ్యవసాయం సేంద్రియ ఎరువులు వంటి వాటిపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరెంటెంట్ నిషార్ అహ్మద్ ఎఫ్ బి ఓ ఏపిఎం నీరజ ఎన్ ఎఫ్ ఏ మహేష్ . రెడ్డి కుమారి లోకేష్ రెడ్డమ్మ రైతు వెలుగు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారు

**అఖిలపక్షాల నాయకులు బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వండి**



తిరుపతి ప్రెస్ క్లబ్ ఏప్రిల్ 10 మనం న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీల 55 శాతం రిజర్వేషన్ ను కల్పిస్తే సీఎం చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారని బిసి గౌడ సంఘం నాయకులు ఆర్పిఐ పార్టీ పేరం నాగేశ్వరరావు, జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్ తెలిపారు . స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో గురువారం బీసీ కుల సంఘ నాయకులు మాట్లాడుతూ పక్క రాష్ట్రాలైన తెలంగాణలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించిందని అలాగే తమిళనాడులో 65% రిజర్వేషన్లు కల్పించారని అలాగే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం 52 శాతం ఉన్న బీసీలకు 55% రిజర్వేషన్ కల్పించాలని కోట మీ ప్రభుత్వం ముఖ్యమంత్రిని కోరుతూ అలాగే రాష్ట్రంలోని బీసీ ఎమ్మెల్యేలు ఎంపీలు అన్ని రాజకీయ పార్టీ బిసి నాయకులు బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు . ఈ సందర్భంగా ఆర్పిఐ నాయకులు మాట్లాడుతూ బీసీలను అందరినీ ఓటు బ్యాంకు గానే చూస్తూ తమకు రాజకీయ ఫలాలను అందనివ్వకుండా అగ్రకులాలు చేస్తున్నారని అందుకే రాయితీలు మాకొద్దు రాజ్యాధికారం కావాలి అని అన్నారు ఈరోజు నుంచి అన్ని జిల్లాలు తిరిగి ప్రభుత్వాలకు కను విప్పు కలిగేలా అన్ని గ్రామాల నుంచి జిల్లాల వారీగా రాష్ట్రమంతా తిరిగి సమర్పించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు . కేసన్న శంకర్రావు అధ్యక్షతన మే 11న భారీ మహాసభను ఏర్పాటు చేస్తున్నామని అన్ని పార్టీల బీసీ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని బీసీల ఐక్యతతో పోరాడి రాజ్యాంగం ప్రకారం దక్కించుకుందామని బీసీ కులాల వారికి పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో వెంకట శివరామ గౌడ్ , యశోద , లక్ష్మి , కామేశ్వరి, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 13 మంది ఎంపిక



చౌడేపల్లి ఏప్రిల్ 10 మనం న్యూస్: స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో 13 మంది ఎంపిక అయినట్లు వెలుగు ఏపీఎం సుబ్రహ్మణ్యం తెలిపారు వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఎంపికను నిర్వహించారన్నారు మండలం నుంచి 53 మంది యువతీ యువకులు హాజరుకాగా వారిలో 13 మంది ఎంపికయ్యారన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్ట్ ప్లేస్మెంట్ ట్రైనర్ లోకేష్ సీసీలు జాబ్స్ కోఆర్డినేటర్ రెడ్డమ్మ పాల్గొన్నారు.


## రోడ్డును ఆక్రమించిన తుడ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

**సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శుల డిమాండ్**

తిరుపతి ఏప్రిల్ 10 మనం న్యూస్ : తుడాలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న రాచా శ్రీదేవి ఆక్రమించి, పెట్టుకున్న గేటును తొలగించి, ఆమె నుంచి రోడ్డును స్వాధీనం చేసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు నేడిక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో మునిసపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కోరారు. రోడ్లను కాపాడాల్సిన తుడా సంస్థలో పనిచేస్తున్న శ్రీదేవి రోడ్డును ఆక్రమించినందుకు ఆమె పైన తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీకష్ణ నగర్ లో ఉన్న తన ఇంటి ముందర ఉన్న పది అడుగులు రోడ్డులో ఇరవై రెండున్నర అడుగుల వరకు ఆక్రమించారని ఆరోపించారు. ఆమె ఇంటి ముందు పది అడుగుల రోడ్డు ఉన్నట్టు శ్రీదేవి 1997లో కొన్న డాక్యుమెంటులో కూడా ఉందని గుర్తు చేశారు. ఈ రోడ్డులోకి ఇతరులెవరూ ప్రవేశించకుండా ఇనుప గేటు పెట్టేసుకున్నారని పేర్కన్నారు. ఆ ఇనుప గేటును తొలగించాలని, మున్సిపల్ రోడ్డు అందరికీ చెందుతుంది కనుక రోడ్డు ఆక్రమణను అడ్డుకోవాలని కోరారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్యను బుధవారం సాయంత్రం కలిసిన సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, పౌరచైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు వాకాప్రసాద్, గౌరవాధ్యక్షులు రాఘవ, రోడ్డు ఆక్రమణ వల్ల ఇబ్బంది పడుతున్న ఏ. వేణుగోపాల్ కలిసి వినతి పత్రం సమర్పించారు. విచారించి తగు చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ కమిషనర్ వారికి హామీ ఇచ్చారు.

## అక్రిడిటేషన్ల జీవో రెడీ!


ఈ నెల 15వ తేది తరువాత జర్నలిస్టు అక్రిడిటేషన్లకు సంబంధించి జీవో వచ్చే అవకాశం ఉంది. పకడ్బందీగా పలు రకాల మార్పులతో ఈ జీవో రూపొందించినట్టు సమాచారం. కనుక ప్రభుత్వం జీవో విడుదల చేసిన వెంటనే జర్నలిస్టులు ఆన్లైన్ లో కొత్త ఫార్మాట్లో వివరాలు అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.



## వివాహానికి హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

చౌడేపల్లి ఏప్రిల్ 10 మనం న్యూస్: మండలంలోని ఓ వివాహానికి మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు మండలంలోని కాగతి పంచాయతీ ఎనమసానిపల్లి కి చెందిన వైకాపా నాయకుడు కుమారుడు గిరినాథ్ రెడ్డి గౌతమిల వివాహానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు మాజీ ఎంపీపీలు అంజిబాబు రుక్మిణమ్మవైకాపా నాయకులు కళ్యాణ్ భరత్ రవిచంద్ర రెడ్డి నాగరాజు రెడ్డి నాయకులు కార్యకర్తలు

## ప్రజా సమస్యలు పరిస్కారమే లక్ష్యం ఎంపీ మిథున్ రెడ్డి



మనం న్యూస్ సదుం ఏప్రిల్ 10: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం రాజంపేట ఎంపీ వెంకట్ మిథున్ రెడ్డి ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మండల అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు మల్లెల గిరి, లోకనాథం, శ్రీరాములు కలసి బస్టాండ్ ఆవరణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు స్పందించిన ఎంపీ స్వంత ఖర్చులతో విగ్రహం ఏర్పాటు చేస్తానని తెలిపారు. అనంతరం పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సమస్యలను తెలిపారు ఎంపీ మిథున్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్మన్నారు ఈకార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతి నిధులు అధికారులు పాల్గొన్నారు

## మద్రాసు బాబును కోల్పోవడం పార్టీకి తీరని లోటు...




గుడిపాల.. ఏప్రిల్ 10 మనం న్యూస్ గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ అలియాస్ మద్రాస్ బాబు 18వ వర్ధంతిని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు సందర్భంగా మద్రాసు బాబు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ మద్రాసు బాబు టిడిపి పార్టీకి ఎనలేని సేవ చేశారని అప్పటిలోనే పార్టీ పక్షాన నిలిచి బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం సాగిస్తూ అటు పార్టీ నాయకుల్లో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వ్యక్తి మద్రాసు బాబు అని కొనియాడారు అనంతరం అన్న క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బాలాజీ నాయుడు మాజీ ఎంపీటీసీ తుమ్మల సాంబశివ నాయుడు ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ కార్యాలయ కార్యదర్శి కిట్టు నాయకులు నాగరాజు యాదవ్ గోవింద గౌడ్ జయదేవ నాయుడు గురు స్వామి అర్జున్ గౌడ్ గోపి బాలసుబ్రమణ్యం రామ్మూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు

## 100 అడుగుల లోతులో మూడు ఇంచులు నీళ్లు రావడం మహా అద్భుతం.



బంగారుపాళ్యం ఏప్రిల్ 10. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తగ్గువారిపల్లి గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్, టిడిపి మండల అధ్యక్షులు లోకనాథ నాయుడు బ్రదర్స్ మాజీ సింగల్ విండో అద్యక్షులు హేమచంద్ర నాయుడు.కు చెందిన ఫ్లాట్లో గురువారం వేసిన బోరు నందు 100 అడుగుల లోతు ప్రాంతంలో మూడు ఇంచుల నీళ్లు రావడం పట్ల మండలంలోని ప్రతి ఒక్కరు మంచి వేసవికాలంలో ప్రభుత్వం అధికారంలో ఉన్న పార్టీకి చెందిన లోకనాథ నాయుడు, హేమచంద్ర నాయుడులకు ఇంతటి నీళ్లు రావడం మహా అదృష్టంగా భావిస్తున్నామని తగ్గువారిపల్లె గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రస్తుతం 500 అడుగులకు పైగా బోర్ వేస్తున్న నీరు మరింతగా పెరుగుతుండడం పట్ల అక్కడికి వెళ్లి చూసిన వారంతా ఆశ్చర్యానికి గురైనట్లు తెలుపుచున్నారు. వైస్ సర్పంచిగా ఉంటూ తగ్గ వారి పల్లి పంచాయతీకి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయుచున్న లోకనాథ నాయుడుకి భగవంతుని ఆశీస్సులు ఇలాగే ఉండాలని తగ్గువారిపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు తెలిపారు.

## తిరుపతి రైల్వే ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌కి సీనియర్ జర్నలిస్టుల ఘన వీడ్కోలు, అభినందనలు.



మనం న్యూస్, తిరుపతి, ఏప్రిల్ 11: కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్ర పాదాల చెంత, తిరుమల తిరుపతి ప్రాంతానికి నాలుగేళ్లపాటు అప్రతిహతంగా సేవలందించిన తిరుపతి రైల్వే ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ విజయవాడకు బదిలీపై వెళ్లుతున్న సందర్భంగా సీనియర్ జర్నలిస్టుల బృందం ఘనంగా వీడ్కోలు పలికింది.డ్యూటీ పరంగా నిరంతరం నిబద్ధతతో, విధివిధానాలతో తన సహచర సిబ్బందితో సమన్వయంగా పని చేసి, పై అధికారుల ప్రశంసలు పొందిన మధుసూదన్, ప్రత్యేకంగా తిరుమల ఆలయ దర్శనార్థం వచ్చే వేలాది భక్తులకు వేళ్లమీద లెక్కపెట్టలేనంత సేవలందించారని ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ భక్తుల సౌకర్యం కోసం ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి ప్రయాణం సులభతరం చేయడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పది స్టేషన్ మాస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు హిందూ రంగరాజన్, పూర్ణచంద్ర, యాసిన్, దినతంతి తులసిరామ్, లక్ష్మీపతి రాయల్ తదితరులు మధుసూదన్ గారిని ఘనంగా సత్కరించారు. సేవా నిరతుడిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న మధుసూదన్ గారి భవిష్యత్ సేవా ప్రయాణం మరింత విజయవంతంగా సాగాలంటూ వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వీడ్కోలు వేడుకలో మధుసూదన్ గారు మాట్లాడుతూ, తిరుపతిలో పని చేయడం తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవంగా పేర్కొన్నారు. తిరుమల క్షేత్రానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులోనూ అదే భక్తి భావంతో పనిచేస్తానని తెలిపారు. జనహిత కోసం పనిచేసే అధికారి ప్రతి చోటా ఆదరణ పొందుతాడనేది మధుసూదన్ మనకు ఓ ఆదర్శం.

# చేబ్రోలు కిరణ్ అసభ్య పదజాలంపై వైఎస్ఆర్సిపి నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 10 మనం: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి భార్య భారతి పై టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్ అసభ్య పదజాలంతో యూట్యూబ్ లో వ్యాఖ్యానించడంపై గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు కె మణి నాయుడు, సత్తివేడు నియోజవర్గ జె సి ఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ , రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉగ్గుమూడి గురునాథం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆడవాళ్ళ పై అసభ్య పదజాలం వాడడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందనిఈ ధోరణి మారకపోతే కూటమి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు తెలుగు దేశం ఐటిడిపి సభ్యుడు వ్యాఖ్యలు యావత్ సమాజం సిగ్గుపడేలా ఉందని ఆడవారి పై ఇలాంటి వ్యాఖ్యలు సబబు కాదు కూటమి ప్రభుత్వం ఆడవారి గురించి చెప్పే మాటలకి చేతలకి సంబంధం లేదన్నారు.. ఇలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసిన వెంటనే కఠినమైన చర్యలు తెలుసుకోవాలి. అలా కాకుండా కిరణ్ పై నామమాత్రం కేసు పెట్టీ చేతులు చేతులు దులుపుకుంటే కూటమి ప్రభుత్వం పాలనపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు కె మణి నాయుడు, సత్తివేడు నియోజకవర్గం జే సి ఎస్ కో కన్వీనర్ వేలూరు రాకేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉగ్గుమూడి గురునాథం, వైఎస్ఆర్సిపి నాయకులు ఉగ్గుమూడి రాజశేఖర్, గోపాల్ రెడ్డి, అమర్ లింగం, బాబు రెడ్డి, సర్పంచ్ ప్రసాద్ పాల్ ఎక్స్ సర్పంచ్ గురవయ్య,, సర్పంచి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు

# నేడు తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

### ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులకు అనుమతి

### తుంబురు తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు





తిరుమల,ఏప్రిల్10,మనం న్యూస్: తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి ఏప్రిల్ 11, 12వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి ఏప్రిల్ 11, 12వ తేదీల్లో ఉదయం 05 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు. భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, టీటీడీ విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

# బి.కొత్తకోటలో క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్



బి.కొత్తకోట,ఏప్రిల్ 10, మనం న్యూస్: బి.కొత్తకోట మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం అనంతరం క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మండలంలోని బూచుపల్లి గ్రామంలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా రైతు ఎస్ నగేష్ బాబు పాలీహౌస్ లో చేపట్టిన గులాబీ పూల సాగును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా పూల సాగు, నిర్వహణ ఖర్చులు, ఆదాయాలపై రైతును కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.40 లక్షల అంచనాతో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా రోజా పూల సాగును చేపట్టినట్లు రైతు కలెక్టర్ కు వివరించారు. పథకంలో భాగంగా 50 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు.అలాగే బీరంగి గ్రామంలో మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న టమోటా మిరప పంటలను కూడా కలెక్టర్ పరిశీలించి అధికారులు రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన, పూలు, కూరగాయ సాగు రైతులందరూ అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు మండల ఉద్యాన అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## యానాది కాలనీలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించిన బిజెపి నాయేకులు



వెదురుకుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 10 : వెదురుకుప్పం మండలం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి పంచాయతీ మహేశ్వరపురం యానాది కాలనీలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బి. అశోక రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి స్థానికులు కష్టాలను అడిగి తెలుసుకుని మేమున్నాం మీ కష్టాలను మేం నెరవేరుస్తాం అని హామీ భారతీయ జనతా పార్టీ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ దేశానికి ప్రధానమంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి యానాదులకు విపులంగా తెలియజేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వ్యక్తులను కలిసి పలు విషయాలపై చర్చించారు అక్కడ జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ బోడు రెడ్డి, హనుమంత రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్ రాజు, కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజేంద్రరెడ్డి సీనియర్ నాయకులు చెంగారెడ్డి,విజయభాస్కర్ రెడ్డి ఎస్టీ మోక్ష మండల అధ్యక్షులు శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 13.78 లక్షల సారా, కర్ణాటక మద్యం ధ్వంసం

మదనపల్లి, ఏప్రిల్ 10, మనం న్యూస్: మదనపల్లె ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 212 కేసుల్లో నాటు సారా, కర్ణాటక మద్యాన్ని ధ్వంసం చేసినట్లు మదనపల్లి ఎక్సైజ్ సీఐ భీమలింగ తెలిపారు. ప్రొహిబిషన్ %ఙ% ఎక్సైజ్ కడప జిల్లా డిప్యూటీ కమీషనర్ ఆదేశాలతో జిల్లా ప్రొహిబిషన్ %ఙ% ఎక్సైజ్ అధికారి మధు సూధన్ సమక్షంలో రూ.13, 78, 700 విలువచేసే కర్ణాటక మద్యం, నాటు సారాను తీసుకెళ్లి పట్టణానికి సమీపంలో ఉన్న మైదానంలో గురువారం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ధ్వంసం చేసిన మద్యం, నాటు సారా వివరాలు.. 56 నాటు సారా కేసుల్లో రూ.5,66,700/- విలువ కలిగిన 1889.3 లీటర్ల నాటు సారా, 132 కేసుల్లో పట్టుబడ్డ కర్ణాటక మద్యం రూ. 6,32,500 లు, 863.61 లీటర్లు, అక్రమ మద్యం, 18కేసుల్లో 56 లీటర్ల బీర్లు, సుమారుగా రూ. 72,190/విలువ కలిగినవి, అలాగే 6 కేసుల్లో 84.93 లీటర్ల డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను, 650ఎంఎల్ బీర్లను ట్రాక్టర్ తో సహా నశింపజేశామన్నారు. రూ. 1,07000/- విలువ కలిగిన 2139.55 కిలోల బెల్లం ను నీటి గుంటలో పారబోసి నశింపజేయడ మైందన్నారు

## విద్య తో తమ కలలను సాకారం చేసుకోండి..!

(మొదటి పేజీ తరువాయి)

మాని శ్రమించాలన్నారు. నేడు పోటీ తత్వంలో ఉన్న విద్యారంగం, గత ఏడాదిలో ఎన్నో అవరోదాలను దాటుకుంటూ పదో తరగతి ఉత్తీర్ణతలో శ్రీసాయిరాం హై స్కూల్ మండల స్థాయి లో ర్యాంకుల పరం పరలను కైవసం చేసుకున్నదని,అందుకోసం పాఠశాల యాజమాన్యం చేసిన కృషి అభినందనీయమన్నారు. ఎంతోమంది విద్యార్థులను విద్యావేత్తలుగా తీర్చిదిద్ది సమాజసేవలో పునరంకితం చేయాలన్నదే తన జీవితం లక్ష్యం అని ఆయన వెల్లడించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కళ లలో విద్యార్థులు కెవ్వు కేక మనిపించేలా డాన్సులతో అలరించారు.ఈ కార్యక్రమంలో అపుస్మా వెంకటరమణారెడ్డి,టీటీడీ బోర్డు మెంబెర్ భానుప్రకాష్ రెడ్డి, బిజెపి తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ సామంచి శ్రీనివాస్,వెంకటరామిరెడ్డి రఘునాధ్ రెడ్డి 7హిల్స్ స్కూల్,శ్రీ సాయిరాం పాఠశాల యాజమాన్యం సుభాషిణి అరుణ గౌసియా,కవిత సున్ని, రేణుక, ప్రసన్న, పావనీలు పుష్పలత, ఉమ్మిషా, బిందు, సాహీద్, గౌతమ్,చందు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం-ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని

### తల్లి ముర్రుపాలతోనే బిడ్డకు వ్యాధినిరోధక శక్తి అంటూ వెల్లడి



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 10, మనం న్యూస్ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐ సిడిఎస్ చిన్నగొట్టిగల్లు మండల సూపర్వైజర్ సుహాసిని అన్నారు. గురువారం జంగావాండ్లపల్లి పంచాయతీలోని బోడిరెడ్డిగారి పల్లె అంగన్వాడీ కేంద్రంలో ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలు 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు,పిల్లలు ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పాలు కోడి గుడ్డు,ఆకుకూరలు కూరగాయలు పప్పు దినుసులు మాంసకృతులు పిండి పదార్థాలు వంటి సమతుల్య ఆహారాన్ని తీసుకోవా లన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రు పాలను పట్టించాలన్నారు.ముర్రు పాలు వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు కేవలం బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలన మాత్రమే ఇవ్వాలని తెలియజేశారు ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంతో పౌష్టికార ప్రదర్శన చేసి పౌష్టికాహారం పై అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నర్సిన్ ఆశా వర్కర్ అంగన్వాడి టీచర్లు హైమావతి హేమలత గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి ఎలుగుబంటి మృతి

### వన్య ప్రాణులకు మృత్య పాశాలుగా మారుతున్న విద్యుత్ తీగలు

### అక్రమ విద్యుత్ సరఫరా పై పట్టించుకోని అధికారులు...

### ఇంకెన్ని వన్య ప్రాణులు కోల్పోతే స్పందిస్తారో మరి అంటూ అధికారులు తీరు పై వెల్లువెత్తుతున్న బహిరంగ విమర్శలు



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 10మనం న్యూస్: విద్యుద్ఘాతానికి ఎలుగుబంటి మృతి చెందిన సంఘటన చిట్టెచెర్ల పంచాయతీలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. రైతులు తాము పండించిన పంటలను అడవి జంతుల భారీ నుండి కాపాడుకోవడానికి అక్రమంగా తీస్తున్న కరెంట్ ఆ వన్యప్రాణులు పాలిట మృత్యు పాశాలుగా మారుతున్నాయి.అక్రమ కరెంట్ సరఫరాల పై సంబందించిన అధికారులు సరైన చర్యలు తీసుకోక పోవడంతోనే ఇలాంటి సంఘటనలు మరలా మరలా పునరావృతమవుతుండడానికి ప్రధాన కారణం గా మారుతున్నది.అయితే ఎలుగుబంటి మృతికి కారణాలు గురించి సంబందించిన అధికారులు పూర్తి స్థాయి లో విచారణ చేపడుతున్నారు.అక్రమ విద్యుత్ సరఫరా పై అధికారులు సక్రమంగా దృష్టి పెట్టకపోతే ఒక ఏనుగుగే కాదు , ఒక కణితే కాదు,ఒక ఎలుగుబంటే కాదు మరెన్నో వన్యప్రాణులు చనిపోవాల్సివస్తుంది.ఇప్పటికే వేటగాళ్లు ఉచ్చుకు బలై పోతున్న ఎన్నో వన్య ప్రాణులు తమ ఉనికినే కోల్పోయే పరిస్థితులు దాపురించాయని పలువురు బహిరంగంగా విమర్శలు చేస్తుడడం కొసమెరుపు.